క్లుప్తంగా

అబ్దుల్ బారీకి శుభాకాంక్షల వెల్లువ



అబ్దుల్ బారీని సన్మానిస్తున్న రవూఫ్, షాకీర్‌లు

పహాడీషరీఫ్: కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మహ్మద్ అబ్దుల్ బారీని మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకుడు సయ్యద్ అబ్దుల్ రవూఫ్, మీర్జా షాకీర్ బేగ్ శుభాకాంక్షలు తెలిపారు. షాహిన్ నగర్‌లోని ఆయన నివాసంలో కలిసి పూలబొకే ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి విజయం కోసం అందరం కలిసి కట్టుగా పని చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ బిన్ హాజబ్, అబ్దుల్లా బస్రావి, ఫైసల్ ఖాన్, ఉమర్ బాహమాద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

తలకొండపల్లి: మండలంలోని వెంకటాపూర్‌లోని లక్ష్మీనారాయణస్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం తెల్లవారుజామున స్వామివారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేకంగా అలంకరించిన రథంపై లక్ష్మీదేవి సమేత నారాయణస్వామి విగ్రహాలను అధిష్ఠింపజేసి ఆలయ పరిసరాల్లో ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారి రథోత్సవంలో పాల్గొన్నారు. నారాయణస్వామి నామస్మరణతో యువకులు, భక్తులు రథాన్ని లాగేందుకు పోటీపడ్డారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్‌యాదవ్, ఆలయ చైర్మన్ శేఖర్‌గౌడ్, వైస్ చైర్మన్ అంజన్‌రెడ్డి, ఎంపీటీసీ గౌరిరెడ్డి సునీత, రాఘవేందర్‌రెడ్డి, అడ్వకేట్ శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసామూర్తి, రఘుమారెడ్డి, జగన్, దశరథం, శ్రీనివాసురెడ్డి, శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

మంచాల: భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సతీమణి చామల డింపుల్‌రెడ్డి ఆదివారం ఎల్లమ్మతండాలో ఇంటింటికి తిరిగి చేతి గుర్తుపై ఓటేసి తన భర్తను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండమోని జయమ్మ ఆధ్వర్యంలో డింపుల్‌రెడ్డి గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు మేలు జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హునానాయక్, మల్లేశ్ మహిళా నాయకురాళ్లు పద్మ, శిల్ప, జయమ్మ, లావణ్య, వీణ, కల్పన, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

స్వయంకృషితో ఆర్థిక ప్రగతి

జెడ్పీటీసీ సభ్యురాలు జంగమ్మ

యాచారం: స్వయంకృషితో ఆర్థిక ప్రగతి సాధించాలని జెడ్పీటీసీ సభ్యురాలు చిన్నోళ్ల జంగమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం లక్ష్మీప్రియ ట్రేడర్స్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాలే ముఖ్యం కాదు.. ఆర్థిక వనరుల కోసం వ్యాపారాలపై దృష్టి పెట్టాలని సూచించారు. వ్యాపారాలతోనే మంచి లాభాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డితో కలసి ఆమె ట్రేడర్స్ కార్యాలయాన్ని ప్రారంభించగా, బీఎన్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి ధర్మకాంటను ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్ఛాభాషా, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, లక్ష్మీప్రియ ట్రేడర్స్ యజమాని తలారి మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు ఆర్థిక సాయం

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో చెన్నకేశవస్వామి స్టేజి నాటకాన్ని చక్కటి వేషాధారణతో ప్రదర్శిస్తున్నారు. చక్కగా అభినయం చేస్తూ, నృత్యాలు, డ్యాన్స్‌లు, ఆటపాటలతో అలరిస్తున్నారు. సోమవారం శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాసురెడ్డి రూ. 5000 కళాకారులకు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో విష్ణు, నరసింహ, శివ, హరికృష్ణ, రామచంద్రయ్య, జంగయ్య, చెన్నయ్య, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లన్న, బీరప్ప ఉత్సవాలు

చేవెళ్ల: మండలంలోని దామరగిద్ద గ్రామంలో మలన్న, బీరప్ప ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గ్రామస్తులు స్వామివార్లకు బోనాలు చేసి నైవేధ్యాలు సమర్పించారు. ఈ ఉత్సవాల్లో గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో బోనాల ఊరేగింపు వైభవంగా సాగింది. పూజా కార్యక్రమాల్లో చేవెళ్ల ఎంపీపీ ఎం.విజయలక్ష్మి, బీజేపీ నాయకులు అనంత్‌రెడ్డి, వైభవ్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కుంచం శ్రీనివాస్, అశోక్, మధుసూదన్‌రెడ్డి, గ్రామ నాయకులు యూత్‌సభ్యులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

జల్‌పల్లిలో తాగునీటి ఎద్దడి

- మూడు, నాలుగు రోజులకోసారి నీటి సరఫరా
- వాటర్ ప్లాంట్లను ఆశ్రయిస్తున్న జనం
- పట్టించుకోని అధికారులు

పహాడీషరీఫ్: హైదరాబాద్ మహా నగరాన్ని ఆనుకొని ఉన్న జల్‌పల్లి మున్సిపాలిటీలో కృష్ణా నీటి సరఫరా ఇప్పటికీ పూర్తి స్థాయిలో లేదు. పక్కనే ఉన్న పాతబస్తీలో రోజు విడిచి రోజు పుష్కలంగా నీటి సరఫరా జరుగుతున్నా, ఇక్కడ మాత్రం మూడు, నాలుగు రోజులకోసారి అరకొర సరఫరా అవుతుంది. కొన్ని బస్తీల్లో వాల్వు, ఇతర మరమ్మతుల కారణంగా సరఫరా నిలిచిపోవడంతో ప్రజలకు తాగు నీటి కష్టాలు తప్పడం లేదు. ఉస్మాన్‌నగర్, క్యూబా కాలనీ, వాదే ముస్తఫా, సాదత్‌నగర్‌లలో ప్రధానంగా సమస్య నెలకొంది. వెరసి ఇక్కడి ప్రజలు అనధికార వాటర్ ప్లాంట్‌లలో లీటర్ల చొప్పున కొనుగోలు చేస్తూ అటు ఆరోగ్యం, ఇటు జేబులకు చిల్లులు పెట్టుకోవాల్సి వస్తుంది.



ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న ఉస్మాన్‌నగర్ వాసులు (ఫైల్)

మిషన్ భగీరథ ఫేజ్–2...

మిషన్ భగీరథ ఫేజ్–2 కింద ఈ మున్సిపాలిటీలో రూ.72 కోట్ల వ్యయంతో వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం, పైప్‌లైన్ల పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం కొత్తపేట గ్రామ పరిధిలోని బోడిగుట్టపై 60 లక్షలు, పహాడీషరీఫ్‌లో 30 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్ల నిర్మాణ పనులు తుది దశలో ఉన్నాయి. రెండు రిజర్వాయర్ల నిర్మాణంతో పాటు పైప్‌లైన్ లేని బస్తీలలో లైన్లు వేసేపనిలో అధికారులు తలమునకలయ్యారు. అంతకుముందు ఫేజ్–1 కింద జల్‌పల్లి, శ్రీరాం కాలనీలో 5 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన రెండు ట్యాంక్‌లు, వాదే ముస్తఫాలో 20 లక్షల ట్యాంక్, బిస్మిల్లా కాలనీలో 3 లక్షల ట్యాంక్, ఎర్రకుంటలో 90 వేల సామర్థ్యం కలిగిన ట్యాంక్‌లు నిర్మాణాలు పూర్తి చేసుకొని ప్రజల దాహార్తిని కొద్ది మేర తీరుస్తున్నాయి.

అక్రమ నీటి కనెక్షన్లు

సాధారణంగా డిమాండ్‌ను బట్టి ఆ స్థాయిలో సరఫరా చేసేందుకు అవకాశం ఉంటుంది. కాని జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో మాత్రం స్థానిక పరిస్థితుల ప్రభావంతో పెద్ద ఎత్తున అక్రమ నీటి కనెక్షన్లను తీసుకున్నారు. ఇందులో ప్రధానంగా పహాడీషరీఫ్ గ్రామమే పరిగణనలోకి వస్తుంది. రికార్డ్‌లో ఉన్న కనెక్షన్లకు సరిపడా మాత్రమే నీటి సరఫరా చేస్తున్నారు. కానీ అక్రమ కనెక్షన్లు రెండు మూడింతలు ఉండడంతో నీటి సరఫరా నిర్వహణ కష్టతరంగా మారింది.

రోజు విడిచి రోజు సరఫరా చేయాలి



మారుమూల గ్రామాలలో సైతం కృష్ణా జలాలు సరఫరా అవుతున్నాయి. కానీ ఈ మున్సిపాలిటీలో పూర్తి స్థాయిలో సరఫరా చేయడం లేదు. క్యూబా కాలనీలో కొన్ని రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. ఇక ప్రైవేట్ ప్లాంట్‌కు వెళ్లాలంటే ఒక్కో డబ్బాకు రూ.15–20లు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి మున్సిపాలిటీలో కృష్ణానీటిని సరఫరా చేయాలి.

– సయ్యద్ ఫెరోజ్, క్యూబా కాలనీ

చర్యలు తీసుకుంటాం



వేసవిలో నీటి ఎద్దడి రాకుండా తగిన చర్యలు తీసుకుంటాం. నీటి సరఫరాకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించేలా సిబ్బందిని అప్రమత్తం చేశాం. ప్రస్తుతం తుది దశ నిర్మాణంలో ఉన్న రెండు భారీ రిజర్వాయర్లు పూర్తయితే ఇక మున్సిపాలిటీలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. అవసరమైన బస్తీలలో వాటర్ ట్యాంకర్ల ద్వారా కూడా నీటి సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించాం.

– గోవింద్ గౌడ్, డిప్యూటీ జీఎం

మేడేను జయప్రదం చేయండి

ఏఐడబ్ల్యూటీయూ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



బాలాపూర్‌లో వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏఐడబ్ల్యూటీయూ నాయకులు

బడంగ్‌పేట్: మేడేను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం బాలాపూర్‌లోని శివాజీచౌక్ వద్ద ఏఐడబ్ల్యూటీయూ(ఆల్ ఇండియా వర్కర్స్ ట్రేడ్ యూనియన్) తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారత కార్మిక సంఘాల ట్రేడ్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఆర్ ఝాన్సీ, సహాయ కార్యదర్శి బి భాను ప్రసాద్‌లు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో కార్మిక సంఘాలు కార్మిక సమస్య పరిష్కారాలకు ఏకం కావాలన్నారు. కలిసివచ్చే కార్మిక సంఘాలను కలుపుకుని కార్మిక హక్కుల కోసం పోరాటం చేస్తామన్నారు. దేశంలో సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వం కావాలంటే కార్మిక శక్తులన్ని ఏకం కావాలని పిలుపునిచ్చారు. చికాగో నగర పోరాట ఫలితమే రోజుకు 8 గంటల పనిదినాలని గుర్తు చేశారు. పోరాడితే పోయేదేమిలేదు బానిస సంకెళ్లు తప్ప అని మరోమారు గుర్తు చేశారు. పరిశ్రమల్లో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు జెండా ఎగురవేయా లని పిలుపునిచ్చారు. కనీస వేతన జీవోలను తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల కార్యదర్శి నవీన్‌కుమార్, పి సంధ్యారాణి, నాగేంద్రమ్మ, లక్ష్మీనారాయణ, ఇంద్రాల శేఖర్, జ్యోతి, మండల కమిటీ సభ్యులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



పార్టీలో చేరిన ఖాజా పాషా తదితరులు

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ నాయకుడు సయ్యద్ ఖాజా పాష కాంగ్రెస్‌లో చేరారు. చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, మహేశ్వరం ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిలు ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఖాజా పాష మాట్లాడుతూ ముస్లింలకు కాంగ్రెస్‌తోనే న్యాయం జరుగుతుందన్నారు. 4శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత కూడా కాంగ్రెస్‌దేనన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీలోని ముస్లింలంతా ఆపార్టీకే ఓటు వేసి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధిక స్థానాల్లో ఎంపీ అభ్యర్థులు గెలుపొందుతారన్నారు. పార్టీలో చేరిన వారిలో షేక్ జాఫర్, ఎజాజ్, ఇంతియాజ్, ఇలియాస్ పాష, అస్లాం తదితరులు ఉన్నారు.

'కాసాని'కి మద్దతుగా ప్రచారం



మీర్‌పేట: చందన చెరువు వద్ద వాకర్స్‌ను ఓటు అభ్యర్థిస్తున్న సబితారెడ్డి



మాదాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మీర్‌పేట: బీఆర్‌ఎస్ చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి ఆదివారం ఉదయం మీర్‌పేట కార్పొరేషన్ పరిధి చందన చెరువు, మంత్రాల చెరువు వద్ద ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వాకర్స్‌ను కలిసి లోక్‌సభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత పదేళ్లలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుంచారన్నారు. బీఆర్‌ఎస్ ద్వారానే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రజలంతా కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచేందుకు కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే వెంట మేయర్ ఎం.దుర్గ, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ఫ్లోర్‌లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మీర్‌పేట అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్‌గౌడ్, వంటేరు నర్సింహారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌దే విజయం

కందుకూరు: చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి విజయం తథ్యమని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్‌ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డి చంద్రశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని మాదాపూర్, కొలన్‌గూడ, జబ్బార్‌గూడ గ్రామాల్లో ప్రతీ ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో కె జంగారెడ్డి, ఎస్ కొండల్‌రెడ్డి, బి వెంకటేశ్, జి సామయ్య తదితరులు పాల్గొన్నారు.

రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి



కందుకూరులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కందుకూరు: చేవెళ్ల లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కందుకూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి కూడా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, ఏ మొహం పెట్టుకుని ప్రజలను ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్‌కి డిపాజిట్ కూడా రాదని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ విజయం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు సరికొండ పాండు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణాప్రతాప్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గాదె కుమార్, సరికొండ జగన్, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, ప్రశాంత్‌కుమార్, సురసాని రాంరెడ్డి, నిమ్మ శేఖర్‌రెడ్డి, కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, పాముల కృష్ణ, సురసాని ప్రతాప్‌రెడ్డి, జి అనిల్, శ్రీధర్‌రెడ్డి, ఎడ్ల కృష్ణ, ఎం విష్ణు, కె.యాదగిరి, జి కిష్టయ్య, కె.జంగయ్య, కె.కృష్ణ, కె.పాండు, సుధాకర్, సుభాష్, రాకేష్, మల్లేష్, రమేష్, చెన్నయ్య, విజయ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయమే లక్ష్యం

ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలని పీసీసీ ఎన్నికల ప్రచార కమిటీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని దెబ్బడగూడలో 15 కులాలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్‌కే సాధ్యమన్నారు. అందరూ పార్టీ గెలుపునకు తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా కులాల నాయకులు ఎమ్మి యాదయ్య, నీలం అంజయ్య, నీలం వెంకటేశ్, నీలం గిరధర్, కుమ్మరి కృష్ణ, మంగలి సురి, చంద్రయ్య, శ్రీరాములు, కె.వెంకటయ్య, ఎండీ ఆశం, మల్లేపల్లి రాజు, మల్లేపల్లి సామయ్య, టి.జంగయ్య, దుగ్గి జంగయ్య, జైపాల్ రెడ్డి, నరేష్, జంగయ్య, జగదీశ్వర్‌రెడ్డి, ప్రభాకర్, నాగిళ్ల రవి, విఘ్నేశ్వర్‌రెడ్డి, సామ వెంకట్‌రెడ్డి, కుమార్, సత్తయ్య, కుమార్, జంగయ్య, కొండల్ పాల్గొన్నారు.



దెబ్బడగూడ సమావేశంలో పీసీసీ నాయకుడు జంగారెడ్డి

చర్యలేవీ?

- యథేచ్ఛగా అనుమతుల్లేని కంపెనీల నిర్వహణ
- వ్యర్థ రసాయనాలకు రాత్రిపూట నిప్పు
- కాలుష్యమయంగా శ్రీరాం కాలనీ
- ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానికులు

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలోని శ్రీరాం కాలనీ రోజు రోజుకు కాలుష్య మయంగా మారుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా వెలుస్తున్న కంపెనీల నుంచి వెలువడే దట్టమైన పొగతో స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. కంపెనీలలో వెలువడే రసాయన వ్యర్థాలను నిర్వాహకులు గుట్టు చప్పుడు కాకుండా ఖాళీ స్థలాల్లో పారబోసి నిప్పు పెడుతున్నారు. ఇలా తెల్లవార్లు మంటల నుంచి వచ్చే పొగతో కాలనీలోని ప్రజలు శ్వాస తీసుకునేందుకు ఇబ్బంది పడాల్సి వస్తుంది. చర్మ సంబంధ వ్యాధులు కూడా వస్తుండడంతో ఆవేదనకు గురవుతున్నారు. మరాట భవన్ వెనుకాల సర్వే నంబర్ 57లో అక్రమంగా కొనసాగుతున్న కంపెనీల నుంచి రాత్రి పూట వెలువడే పొగతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో కొందరు పహాడీషరీఫ్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి వెళ్లి చూసేసరికి నిర్వాహకులు కనిపించలేదు. మున్సిపాలిటీ అధికారులను కంపెనీల గురించి ఆరా తీస్తే వాటికి ఎలాంటి అనుమతులు లేవని చెబుతున్నారు. ఈ విషయంలో అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్లాట్ల కోసం ఏర్పాటు చేసిన వెంచర్‌లో అనుమతులు లేని కంపెనీలను ఎలా కొనసాగిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



రసాయన వ్యర్థాలకు నిప్పు పెట్టడంతో వెలువడుతున్న పొగ

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

షాబాద్: ఆధ్యాత్మిక చింతనతో ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత లభిస్తుందని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి పామెన భీంభరత్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని మద్దూరు ఊరదమ్మ, మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాల్లో వారు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని సూచించారు. వేద పండితులు ఆధ్వర్యంలో వారు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రవినాయక్, టీపీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి, మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, పొన్న జయమ్మ వెంకట్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి, సుధాకర్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, గ్రామస్తులు, తదితరులున్నారు.

చైతన్య యూనివర్సిటీలో సతీశ్‌కుమార్‌కు డాక్టరేట్

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని హిమాయత్‌నగర్ సమీపంలో గల చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో డిజైనింగ్ ఆఫ్ డేటా సెక్యూరిటీ ఎక్రిప్ట్ అల్‌గరిథమ్ యూజింగ్ హైబ్రిడైజేషన్ ఆఫ్ ట్రెడిషనల్ ఎస్కోస్టాన్ మెథడ్స్ ఇన్ క్లౌడ్ ఎన్విరాల్‌మెంట్ అనే అంశంపై ప్రొఫెసర్ రమేశ్‌బాబు పర్యవేక్షణలో సతీశ్ కుమార్ పరిశోధన నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి ఆయనను అభినందించి డాక్టరేట్ ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పరిశోధనలు ఎందరో నిర్వహిస్తారని అందులో కొన్ని సమాజానికి ఉపయోగపడేవి ఉంటాయన్నారు. పరిశోధనలు అనేవి పరిజ్ఞానం, నాణ్యతతో ఉంటే అవి ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేట్ అధికారి సాత్వికరెడ్డి, రిజిస్ట్రార్ రవీందర్, ఆచార్య జగదీశ్వర్, కిష్టఫర్, రాజు, పబ్లిక్ రిలేషన్ అధికారిగాదె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దైవచింతన అలవర్చుకోవాలి

షాబాద్: ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలని షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం షాబాద్ మండల పరిధిలోని చందనవెల్లి గ్రామంలో ఉప్పల మైసమ్మ, మాతా అమ్మవారి విగ్రహ నూతన ఆలయ శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మూల నక్షత్రయుక్త వృషభ లగ్నంలో యంత్ర ప్రతిష్ఠాపన, విగ్రహ ప్రతిష్ఠాపన, ప్రాణప్రతిష్ఠ, నేత్రోన్మీళనము, బలిహరణ, సమాధిహోమం, పూర్ణాహుతి, మహామంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో అవినాశ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆయనను సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి సతీమణి ఆశ్లేషారెడ్డి



ప్రచారంలో ఆశ్లేషారెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అనురాధ

షాద్‌నగర్: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి సతీమణి ఆశ్లేషారెడ్డి అన్నారు. కుటుంబ బాధ్యతల్లో తలమునకలయ్యే ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ భర్త గెలుపు కోసం తనవంతు కృషి చేస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి సతీమణి ఆశ్లేషారెడ్డి ఆదివారం షాద్‌నగర్‌లో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భార్య అనురాధ, కేశంపేట జెడ్పీటీసీ తాండ్ర విశాలతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌తోనే నిరుపేదలకు మేలు జరుగుతుందని వివరించారు. బీఆర్‌ఎస్, బీజేపీల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కొత్తూరు, కేశంపేట, షాద్‌నగర్‌లో ఇంటింటి ప్రచారాల్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని అభ్యర్థించారు.

నిరుపేదల సంక్షేమమే ధ్యేయం



కుమ్మెరలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఇంటింటి ప్రచారంలో బీజేపీ నాయకులు

చేవెళ్ల: నిరుపేదల సంక్షేమమే బీజేపీ ధ్యేయమని, పీఎం మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని చేవెళ్ల ఎంపీపీ ఎం.విజయలక్ష్మి, నాయకులు అన్నారు. మండలంలోని ధర్మాసాగర్, కుమ్మెర గ్రామాల్లో వారు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి బీజేపీకి ఓటు వేయాలని కోరారు. కేంద్రంలో పీఎం మోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు బీజేపీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు వారికి ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు దాటినా ఇచ్చిన హామీలను అమలు చేయటంలో పూర్తిగా విఫలమైందన్నారు. అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించడం లేదన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం కష్టపడి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పార్లమెంట్ ఎంపీగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపుతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ బీజేపీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అనంత్‌రెడ్డి, వైభవ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, సామా మానిక్యరెడ్డి, అభిలాశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.